RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 278 శుక్రవారం, అక్టోబర్ 30, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

తెలంగాణ అభివృద్ధికి
కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోంది

- తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- దిల్లీలో జరిగిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సన్నాహక సదస్సులో పాల్గొన్నారు.
- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది
- ఆర్ఆర్ఆర్ తెలంగాణ గేమ్ ఛేంజర్



హైదరాబాద్ :కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యాల దిశగానే తెలంగాణ సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని కేంద్రం నిర్దేశించుకుందని, 30 ట్రిలియన్ డాలర్లలో 10 శాతాన్ని తెలంగాణ కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దిల్లీలో తాజ్ ప్యాలెస్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సన్నాహక సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై పెట్టుబడిదారులను ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అభివృద్ధి విషయంలో కేంద్రంతో కలసి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. రెండు కొత్త విమానాశ్రయాలను కేంద్రం మంజూరు చేసిందని వివరించారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.దేశంలో, హైదరాబాద్‌లో ఏరోస్పేస్ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ బీజం వేశారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రధాని పీవీ నరసింహారావు దేశంలో ఎల్పీజీ సంస్కరణలు ప్రవేశపెట్టారని పునరుద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన పీవీ తెలంగాణ వ్యక్తి కావటం గర్వకారణమని అన్నారు. హైదరాబాద్ చుట్టూ ఆర్ఆర్ఆర్ నిర్మిస్తామని కేంద్రం ఇప్పటికే హామీ ఇచ్చిందని, అది హైదరాబాద్‌కు మరో గేమ్ ఛేంజర్? అవుతుందన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధికి
ప్రత్యేక కార్యాచరణ



హైదరాబాద్, అక్టోబరు 29 : ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై (గురువారం) రాష్ట్ర సచివాలయంలో భట్టి విక్రమార్క ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కీలక అంశాలపై చర్చించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కులం, మతం, డబ్బుతో దేశాన్ని
విభజించాలని చూస్తున్నారు



ఢిల్లీ: కులం, మతం, డబ్బుతో కొన్ని శక్తులు దేశాన్ని విభజించాలని చూస్తున్నాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. అలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత సానుకూల ఆలోచనలతో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దేశ చట్టాలు, నిబంధనలను పాటిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే దేశం బలోపేతమవుతుందని హితవు పలికారు. దేశ ప్రజలందరూ వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పోలీసుల లాఠీలకు
భయపడొద్దు

- నవంబర్1న ర్యాలీకి తరలిరండి: ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు



ఢిల్లీ: నవంబర్ 1న ఇండీ కూటమి తలపెట్టిన చలో దిల్లీ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసులు, లాఠీలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. తమ కుతంత్రాలను ప్రయోగించే దమ్ము బీజేపీకి లేదన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి, దేశాన్ని కాపాడుకోవడానికి కలిసికట్టుగా నడుద్దామని రాహుల్ గాంధీ అన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా విద్యార్థి సంఘాలన్నీ ఈ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. ఇదో అద్భుతమైన మార్చ్ కాబోతుందని అన్నారు.

బ్యాలెట్ ద్వారా బీజేపీకి
బుల్లెట్ దింపాం



హైదరాబాద్ :"ఎన్ని గెలిచామన్నది కాదు, ఎక్కడ గెలిచామన్నది ముఖ్యం. బీజేపీ అబ్బ అయిన ఆర్ఎస్ఎస్ హెడ్‌క్వార్టర్స్‌లోనే బీజేపీని ఓడించి, బ్యాలెట్ ద్వారా బుల్లెట్ దింపాం" అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

నేను అప్పుడు అలా
మాట్లాడాల్సింది కాదు

- కేటీఆర్‌కు సారీ చెప్పిన కొండా సురేఖ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ
- గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన



హైదరాబాద్:తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పారు. గతంలో ఆయనపై చేసిన వ్యక్తిగత, నిరాధారమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరిణామంతో ఆమె తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.అప్పట్లో ప్రతిపక్షంపై చేసిన రాజకీయ విమర్శల్లో భాగంగానే ఆ వ్యాఖ్యలు చేశానని, కేటీఆర్‌ను గానీ, ఆయన కుటుంబ సభ్యులను గానీ ఉద్దేశపూర్వకంగా కించపరిచే ఉద్దేశం తనకు లేదని సురేఖ తన పోస్టులో స్పష్టం చేశారు.

102 ఉద్యోగాలకు టీజీపీఎస్సీ నుంచి
కొత్త నోటిఫికేషన్



హైదరాబాద్:తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆర్థిక, గణాంక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 102 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. వీటిలో మండల ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఎంపీఎస్ఓ), డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులు ఉన్నాయి. అక్టోబర్ 30 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుండగా, నవంబర్ 27 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, వయో పరిమితి, ఫీజు వివరాలను టీజీపీఎస్సీ స్పష్టంగా వెల్లడించింది.

పబ్లిక్ గొంతు నొక్కడం ఏ రకమైన
పబ్లిక్ హియరింగ్ అవుతుంది



హైదరాబాద్:తెల్లారి లేస్తే రాజ్యాంగాన్ని పట్టుకొని పోజులు కొట్టే రాహుల్ గాంధీ మీకాంగ్రెస్ పాలితరాష్ట్రంలోఏంజరుగుతుందో మీకు సోయి లేదా.. పబ్లిక్ హియరింగ్ అని చెప్పి.. పబ్లిక్ గొంతు నొక్కడం ఏ రకమైన పబ్లిక్ హియరింగ్ అవుతుందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కరువులో రాష్ట్రం ఉంటే సుందరీకరణ పేరుతో డ్రామాలు మీరే చెప్తున్నారు.. కరువు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ఊళ్లల్లో నాటకాలు వేయాలంట.. జానపదాలు పాడాలంట.. పద్యాలు పాడాలట.. డ్రామాలు చేయాలట. ఇక్కడ మాత్రం మూసీలో లక్షన్నర కోట్ల లూటీకి ముఖ్యమంత్రి తెరలేపారని అన్నారు.ఆయనకు రియల్ ఎస్టేట్ తప్ప ఏం తెలియదని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు.. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని అంటరు.. అని అంటరని కేటీఆర్ గుర్తు చేశారు. అధికారుల నుంచి మాకు అందుతున్న సమాచారం

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు
ఏరియల్ వ్యూ



అమరావతి, అక్టోబరు 29 : ఆర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (గురువారం) ఏరియల్ వ్యూ ద్వారా ఆయా ప్రాంతాల్లోని పంటలను పరిశీలిస్తున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అమరావతి నుంచి కాట్రేనికోన మండలం చెయ్యేరుకు చేరుకున్నారు.మార్గం మధ్యలో ఏరియల్ వ్యూ ద్వారా ఆర్నబ్ తుఫాన్ వల్ల నష్టపోయిన వరిచేలు, అరటి, కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులను ముఖ్యమంత్రి పరిశీలించి, రైతులకు భరోసా కల్పించారు. ఏరియల్ వ్యూ ద్వారా కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ ప్రాంతాల్లో తుఫాన్ ప్రభావాన్ని పరిశీలించారు. నిమ్మకూరు, పామర్రు, బంటుమిల్లి, నరసాపురం, పాలకొల్లు, అమలాపురం, కాట్రేనికోన ప్రాంతాల్లో నీట మునిగిన పొలాలను, కూలిన కొబ్బరి చెట్లను పరిశీలించి అన్నదాతలతో మాట్లాడారు

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే
కఠిన చర్యలు



ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం

హైదరాబాద్, అక్టోబర్ 29: బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నా మని తెలిపారు.ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు.

మల్లన్నసాగర్‌కు అతి సమీపంలో బ్లాస్టింగ్‌లు



సిద్దిపేట : హైదరాబాద్ మూసీ నది సుందరీకరణకు నీటి తరలింపు కోసం చేపడుతున్న నిర్మాణ పనుల వద్ద బండరాళ్ల బ్లాస్టింగ్ ల వల్ల మల్లన్నసాగర్ రిజర్వాయర్ ప్రమాదంలో పడుతుందని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మల్లన్నసాగర్‌ను బీఆర్ఎస్ నాయకుల తో కలిసి పరిశీలించారు.నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. గత రెండు నెలలుగా మల్లన్న సాగర్ రెండు వందల మీటర్ల దూరంలో బ్లాస్టింగ్‌కు సంబంధిత శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ఆరోపించారు.

శ్రీ సంజీవ స్వామి ఆలయ నిర్వహణ హక్కులపై వివాదం.

- మాన్యాలు కబ్జా చేసి, ఇరవయ్యేళ్లు మోసం చేశారు..
- సిద్ధాంతి పార్థసారథి కుట్రలను తిప్పికొడతాం..
- దొంగ ఎన్కెపల్లి గ్రామస్తుల హెచ్చరిక...



పరిగి,అక్టోబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా దోమ మండలం దొంగ ఎన్కెపల్లి గ్రామంలో వెలసియున్న ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ సంజీవ స్వామి దేవాలయ నిర్వహణ హక్కుల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ఆలయ నిర్వహణ బాధ్యతలను పూర్తిగా తనకే కట్టబెట్టాలని కోరుతూ సిద్ధాంతి పార్థసారథి దేవాదాయ ధర్మాదాయ నిధి న్యాయస్థానంలో (ఎండోమెంట్ ట్రిబ్యునల్) పిటిషన్ దాఖలు చేయడంపై దొంగ ఎన్కెపల్లి గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్థసారథి స్వార్థపూరిత రాజకీయాలు, మోసపూరిత వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బహిరంగంగా నిరసన గళం విప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ సిద్ధాంతి పార్థసారథిపై సంచలన ఆరోపణలు చేశారు. గతంలో ఆయన ఎన్నో ఏండ్ల పాటు దేవాలయ ధర్మకర్తగా ఏకఛత్రాధిపత్యం వహించినప్పటికీ, ఆలయ అభివృద్ధికి ఒక్క పైసా కూడా తీసుకురాలేకపోయారని ధ్వజమెత్తారు. గత 20 సంవత్సరాల కాలంగా "దేవాలయం నిర్మిస్తాను, అద్భుతంగా తీర్చిదిద్దుతాను" అని రంగురంగుల మాటలు చెబుతూ దొంగ ఎన్కెపల్లి గ్రామస్తులను, భక్తులను పదేపదే నిలువునా మోసం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చేతుల్లోనే పరిపాలన ఉండటం వల్లే ఒకప్పుడు వైభవంగా వెలిగిన శ్రీ సంజీవ స్వామి దేవాలయం నేడు పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఆయన స్వార్థం వల్ల గ్రామం తీవ్రంగా నష్టపోయి నాశనమైందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.

– దేవాలయ మాన్యం భూములు పక్కదారి...

పార్థసారథి ధర్మకర్తగా ఏలుబడి సాగిస్తున్న సమయంలోనే భారీ అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఘాటుగా ఆరోపించారు. పరిగి పట్టణ కేంద్రంలో అత్యంత విలువైన సర్వే నంబరు 383 లోని దేవాలయ మాన్యం భూమి ఆయన హయాంలోనే స్వామి వారి పేరు మీద నుంచి అక్రమంగా ఇతరుల పేర్లకు మారిపోయిందని ధ్వజమెత్తారు. స్వామివారి ఆస్తులను కాపాడాల్సిన వ్యక్తే, ఆస్తులు పక్కదారి పట్టేలా వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు.

– ఈవో వచ్చాకే రూ. 20 లక్షల ఆదాయం...

పార్థసారథి అక్రమ పాలనకు తెరదించుతూ దేవాదాయ శాఖ అధికారులు 2019వ సంవత్సరంలో దేవాలయానికి ప్రత్యేక కార్యనిర్వహణాధికారిని (ఈవో) నియమించారని గుర్తుచేశారు. ఈవో బాధ్యతలు స్వీకరించిన తర్వాతే పారదర్శకత వచ్చిందని, మాన్యం భూముల వేలం ద్వారా వచ్చిన 20 లక్షల రూపాయలకు పైగా నిధులు దేవాలయం పేరిట తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాలో భద్రంగా జమ అయ్యాయని తెలిపారు. దేవాదాయ శాఖ ఆధీనంలో దేవాలయం అభివృద్ధి బాటలో పడుతుంటే, మళ్లీ తన సొంత లాభం కోసం పార్థసారథి ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడం సిగ్గుచేటని నిరసించారు.

– మళ్లీ అప్పగిస్తే ఆమరణ నిరాహార దీక్ష..

పార్థసారథి వేసిన కుట్రపూరిత పిటిషన్‌ను దొంగ ఎన్కెపల్లి గ్రామస్తులు, భక్తులు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ఒకవేళ దేవాదాయ శాఖ గానీ, అధికారులు గానీ ఆయన మాటలు నమ్మి మళ్లీ దేవాలయ నిర్వహణ బాధ్యతలను పార్థసారథికి అప్పగిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. శ్రీ సంజీవ స్వామి దేవాలయం ప్రాంగణంలోనే గ్రామస్తులందరం కలిసి ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి "ఆమరణ నిరాహార దీక్ష" చేపడతామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

– ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ స్పందించాలి...

దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ఎండోమెంట్ ట్రిబ్యునల్‌లో పార్థసారథి వేసిన కేసు వీగిపోయేలా, ఆయన పిటిషన్ కొట్టివేసేలా బలమైన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిగి ఎమ్మెల్యే పెద్దలు కూడా ఈ తీవ్రమైన అంశంపై ప్రత్యేక చొరవ తీసుకుని శ్రీ సంజీవ స్వామి దేవాలయ భూములను, హక్కులను కాపాడి గ్రామానికి న్యాయం చేయాలని కోరారు. అలాగే స్వామివారి ఆలయాన్ని, మాన్యం భూములను కాపాడుకోవడానికి ప్రాంతంలోని హిందూ బంధువులందరూ తమకు అండగా నిలవాలని హృదయ పూర్వకంగా వేడుకున్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా - వెన్న ఈశ్వరప్ప



గండీడ్, అక్టోబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్): గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన దండే భీమయ్య ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న ఆయన, తన తరపున రూ. 5,000/- ఆర్థిక సహాయాన్ని శనివారం స్థానిక బిజెపి నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డమీది మల్లయ్య, మాజీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చాకలి బాలయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు దొడ్డే రాములు, మాజీ ఎంపీటీసీ రేణుక దశరథ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జులు రాములు, నరేందర్, బిజెపి వార్డు సభ్యుడు నరేష్, బూత్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, పార్టీ సీనియర్ నాయకులు వజ్రపతి, గోపాల్, బసప్ప, సి.గోపాల్, గొడుగు వెంకటేష్, నవీన్, గ్రామ పెద్దలు సాయప్ప, రాములు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన దేవరత్ గౌడ్ బూనేటి..



పరిగి, అక్టోబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) :
అంతర్జాతీయ యువ క్రీడా పోటీల్లో భారత జట్టుకు నాయకత్వం అద్భుత ఆటతీరుతో మూడు గోల్స్ సాధించిన వైనం అంతర్జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో దేవరత్ గౌడ్ బూనేటి తన ప్రతిభను చాటుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పద్దెనిమిది దేశాలు పాల్గొన్న అంతర్జాతీయ యువ క్రీడా పోటీల్లో భారత జట్టుకు నాయకుడిగా (కెప్టెన్‌గా అనడానికి బదులుగా) వ్యవహరించిన దేవరత్ గౌడ్ బూనేటి, వివిధ దేశాల జట్లతో జరిగిన ఆటల్లో పాల్గొని మూడు గోల్స్ సాధించారు. ?అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో భారత జట్టుకు నాయకత్వం వహించడంతో పాటు, తన ఆటతీరుతో మూడు గోల్స్ సాధించడం విశేషం. వివిధ దేశాలకు చెందిన క్రీడాకారులతో పోటీపడుతూ భారత జట్టుకు నాయకత్వ బాధ్యతలు నిర్వహించడం ఆయన క్రీడా ప్రయాణంలో కీలక ఘట్టంగా నిలిచింది. చిన్న వయసులోనే అంతర్జాతీయ క్రీడా వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ, జట్టును ముందుండి నడిపించడం అభినందనీయమని క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటున్నారు. ?దేవరత్ గౌడ్ బూనేటి భవిష్యత్తులో ఫుట్‌బాల్ రంగంలో మరిన్ని విజయాలు సాధించి, భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

నవాబ్‌పేట, ను కరువు మండలంగా ప్రకటించాలి..

- బీఆర్ఎస్ 'మహా ధర్నా'



నవాబ్‌పేట, అక్టోబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్) :
మహబూబ్ నగర్ జిల్లా నవాబ్‌పేట మండల కేంద్రాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ 'మహా ధర్నా' నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం. నర్సింలు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో మాజీ జెడ్పీటీసీ ఎం. రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కె. శ్రీనివాస్, బి. అనంతయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు రంజిత్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ ఉన్న ఇతర మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం, అసలు ఉపాధి లేక తీవ్ర వర్షాభావంతో అల్లాడుతున్న నవాబ్‌పేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా విద్దూరంగా ఉందని నాయకులు మండిపడ్డారు. మండలానికి జరుగుతున్న ఈ అన్యాయం స్థానిక ఎమ్మెల్యే చేతకాని తనమేనని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులకు అర్బన్, రూరల్ మండలాల మధ్య వ్యత్యాసం కూడా తెలియకపోవడం శోచనీయమని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నవాబ్‌పేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో కొల్లూరు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారాజు, రఘు గుప్త, గోపాల్, కే. ప్రతాప్, ఎం. అంజయ్య, మండల యూత్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, ఎండి. తాహెర్, వివిధ గ్రామాల ప్రస్తుత, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

బీమాతో కుటుంబాలకు భరోసా..

- మృతురాలి కుటుంబానికి రూ. 10,000 బీమా చెక్కు అందజేత



కుల్కచర్ల, అక్టోబర్ 30 (తెలంగాణ డైలీ న్యూస్):
బీమా పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని హైదరాబాద్-11 విభాగం బీసీఎంబీ రజాక్ పాషా తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అల్లాపూర్ తాండకు చెందిన నెనావత్ గంగ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. జనరల్ ఇన్సూరెన్స్ కింద రూ. 300 చెల్లించగా, మంజూరైన రూ. 10,000/- (పది వేల రూపాయలు) బీమా చెక్కును మృతురాలి కుమారుడు నెనావత్ ఆకాశ్ కు గురువారం రోజున అందజేశారు. అనంతరం బీసీఎంబీ రజాక్ పాషా మాట్లాడుతూ...?"నిరుపేద కుటుంబాలకు కష్టం వచ్చినప్పుడు బీమా పథకాలు కొండంత అండగా నిలుస్తాయి. చిన్న మొత్తంలో ప్రీమియం చెల్లించడం ద్వారా కుటుంబానికి ఎంతో భరోసా లభిస్తుంది. ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వంటి జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలపై అవగాహన పెంచుకొని బీమా చేసుకోవాలి. ?అల్లాపూర్ తాండకు చెందిన నెనావత్ గంగ కేవలం రూ. 300 చెల్లించి జనరల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం వల్ల, ఆమె అకస్మాత్తుగా అనారోగ్యంతో మృతి చెందినప్పటికీ వారి కుటుంబా నికి రూ. 10,000 బీమా పరిహారం అందడం జరిగింది. ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబానికి కొంతవరకు ఊరటనిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంక్ ఖాతాదారులు అందరూ కూడా బ్యాంకు ద్వారా అందుబాటులో ఉన్న ఈ ఇన్సూరెన్స్ సదుపాయాలను తప్పకుండా వినియోగించుకోవాలి. ?ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ వ్యాపార అభివృద్ధి అధికారి మౌలానా, బ్యాంకు శాఖాధికారి దేవదత్ ఎం. ధకానే, క్షేత్రస్థాయి అధికారి హమంత్ రెడ్డి, సీనియర్ సహాయకులు ఏ.జే. గణేష్, పీటీఎస్ బాబు, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

11వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



పరిగి,అక్టోబర్ (తెలంగాణ డైలీ న్యూస్) : పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక కౌన్సిలర్ ఎం.డి. అజాజ్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపడుతున్నారు. ?పనుల ప్రారంభం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వార్డును సందర్శించి, జరుగుతున్న డ్రైనేజీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను, సిబ్బందిని ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం.. కౌన్సిలర్ అజాజ్, ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎం.డి. అజాజ్ మాట్లాడుతూ.. వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. "అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో వార్డులో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రజారోగ్య పరిరక్షణ, కాలనీల శుభ్రతకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాం. రాబోయే రోజుల్లో 11వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ అనిల్, కాలనీ కమిటీ సభ్యులు, వార్డు నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీవారి ఆశీస్సులు పొందిన గడ్డం రవికుమార్ ఆశీర్వచనంతో పాటు ప్రసాదం అందజేసిన టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర

--- ప్రత్యేక దర్శనం అనంతరం టీటీడీ ఈవో చేతుల మీదుగా ఆశీర్వచనం, ప్రసాదం స్వీకరణ





హైదరాబాద్, అక్టోబర్ 29 :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని గురువారం గడ్డం రవికుమార్, డైరెక్టర్ త్రినాథరావు నక్కిన, వై వి రెడ్డి లు ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) ఈవో ఎం. రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర తన చేతుల మీదుగా వారికి స్వామివారి ఆశీర్వచనంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఈవో నుంచి ఆశీర్వచనం, ప్రసాదం అందుకోవడం పట్ల గడ్డం రవికుమార్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ త్రినాథరావు నక్కిన, వై.వి. రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శ్రీవారి దర్శనం, ఆశీర్వచనం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని, మనశ్శాంతిని అందిస్తాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

వికారాబాద్ జిల్లాలో పత్తి రైతుల ఆందోళన.

- సీఎం సొంత జిల్లాలోనే నిరసన జ్వాలలు





కొడంగల్, అక్టోబర్ 30 (తెలంగాణ డైలి న్యూస్) :

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నీటూర్ గేటు సమీపంలో ఉన్న విజయ్ ఇండస్ట్రీస్ కాటన్ మిల్లు వద్ద గురువారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తమ కష్టానికి తగిన గిట్టుబాటు ధర దక్కడం లేదంటూ పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన పత్తి రైతులు మిల్లు ఎదుట భారీ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. మిల్లు యజమాన్యానికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వర్షాభావం ఒకవైపు.. సరైన ధర లేక మరొకవైపు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవక, తీవ్ర నీటి ఎద్దడి కారణంగా పత్తి పంట దిగుబడి భారీగా పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, రాత్రింబవళ్లు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చేసరికి దిగుబడి సగానికి పైగా తగ్గిపోయిందని తెలిపారు. తీరా అరకొరగా వచ్చిన పత్తిని విక్రయించడానికి మిల్లుకు తీసుకొస్తే, వ్యాపారులు మిల్లు యజమానులు సిండికేట్‌గా మారి మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు.

- అడ్డగోలు కోతలతో రైతుల శ్రమ దోపిడీ...

తేమ శాతం నెపంతో, పత్తి నాణ్యత సరిగా లేదనే సాకులు చూపుతూ కాటన్ మిల్లు యాజమాన్యం క్వింటాలు పత్తికి వేల రూపాయల కోత విధిస్తోందని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లు వద్ద గంటల తరబడి వాహనాల్లో నిరీక్షించినా సరైన స్పందన లభించడం లేదని, మద్దతు ధర అడిగితే పంటను కొనుగోలు చేయబోమని బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు.

- ప్రభుత్వ వైఫల్యంపై తీవ్ర విమర్శలు...

ఈ సందర్భంగా ఆందోళనలో పాల్గొన్న రైతులు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్‌లోనే, అందునా సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి ఆనుకుని ఉన్న కొడంగల్ ప్రాంతంలోనే రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే, ఇక రాష్ట్రవ్యాప్తంగా మిగతా జిల్లాల్లో రైతుల పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ధ్వజమెత్తారు.

- ఘాటు వ్యాఖ్యలు -- తీవ్ర ఆగ్రహం...

"ముఖ్యమంత్రి నియోజకవర్గం పక్కనే రైతులు గిట్టుబాటు ధర లేక రోడ్డెక్కి నిరసన తెలిపే పరిస్థితి రావడం ప్రభుత్వ దౌర్భాగ్యానికి నిదర్శనం" అని రైతులు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు అండగా ఉంటామని, గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పాలకులు మారినా రైతుల తలరాతలు మారలేదని, కష్టాల్లో ఉన్న అన్నదాతను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్ర ఆరోపణలు చేశారు.

- సమస్య తీరకపోతే ఆందోళన తీవ్రతరం...

కాటన్ మిల్లు వద్ద జరుగుతున్న ఈ దోపిడీపై జిల్లా అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. వెంటనే కాటన్ మిల్లు వద్ద ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం పత్తి కొనుగోలు ప్రారంభించాలని, తేమ శాతం పేరుతో కోతలు విధిస్తున్న వ్యాపారు లపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రహదారులను దిగ్బంధించి ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అధికారులు వచ్చి న్యాయం చేసే వరకు నిరసన విరమించేది లేదని రైతులు భీష్మించుకూ ర్చోవడంతో కాటన్ మిల్లు వద్ద ఉద్రిక్తత కొనసాగుతోంది.

పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు.


వేలేరు, అక్టోబర్ 29 ::



హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డి ఎల్ ఎస్ ఏ) ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పోక్సో చట్టం, బాల్యవివాహాలు, గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, మోటార్ వెహికల్ చట్టంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, ఆపద సమయంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య, ఎంఈఓ చంద్రమౌళి, జిల్లా న్యాయస్థాన న్యాయవాది కోడూరి.రవి, వేలేరు ఎస్సై నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి.

భార్య, రెండేళ్ల కుమార్తెను వదిలి వెళ్లడంతో కుటుంబంలో విషాదం.



వేలేరు, అక్టోబర్ 29,:: హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామ శివారులో ఈ నెల 20న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన పీచర గ్రామానికి చెందిన మాతంగి రాజేష్ (33) చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. వరంగల్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా, మల్లికుదుర్ల శివారులోని చెరువు వద్ద ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో రాజేష్ తీవ్రంగా గాయపడ్డాడు.మొదట వరంగల్‌లో చికిత్స పొందిన రాజేష్‌ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, రెండేళ్ల కుమార్తె ఉన్నారు. రాజేష్ మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది.

ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు మెరుగ్గా ఉండాలి

- **వికారాబాద్ అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**
- **వికలత్వ నిర్ధారణ కేంద్రం, క్యాన్సర్ వార్డుల ఆకస్మిక తనిఖీ**

వికారాబాద్, అక్టోబర్ 30 (తెలంగాణ డైలి న్యూస్) :

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఆదేశించారు. గురు వారం ఆయన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లోని వికలత్వ నిర్ధారణ కేంద్రం మరియు క్యాన్సర్ వార్డులను ఆకస్మికంగా సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా పరిశీలించారు.?దివ్యాంగులకు సకాలంలో సేవలు ముందుగా వికలత్వ నిర్ధారణ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, దివ్యాంగులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు ధృవీకరణ




ప్రక్రియను పరిశీలించారు. నిర్ధారణ కోసం వచ్చే దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో సేవలు పూర్తి చేసి, సర్టిఫికెట్లు అందేలా చూడాలని అక్కడి వైద్యులను ఆదేశించారు.?క్యాన్సర్ రోగుల పరామర్శ, అనంతరం క్యాన్సర్ వార్డును సందర్శించి, అక్కడ చికిత్స పొందు తున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. వార్డులో అందు బాటులో ఉన్న వైద్య సదుపాయాలు, మందుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబోధ్, పంచాయతీ రాజ్ ఈఈ ఉమేష్, ఇతర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కొందుర్గు ను గంజాయి రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలి

- **కొందుర్గు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ..చేసిన డీసీపీ శిరీష**
- **ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**
- **ఆన్‌లైన్ గేమ్‌లకు దూరంగా ఉండాలని హెచ్చరిక**

కొందుర్గు, అక్టోబర్ 30 (తెలంగాణ డైలి న్యూస్)



కొందుర్గు ప్రాంతంలో నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు వినియో గంపై ఉక్కుపాదం మోపాలని షాద్‌నగర్ మండల పోలీసు



అధికారి (డీసీపీ) శిరీష రాఘవేంద్ర సిబ్బందిని ఆదేశించారు. గురువారం కొందుర్గు పోలీస్ స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా సంద ర్శించి, స్టేషన్ పనితీరు, రికార్డుల నిర్వహణ సిబ్బంది విధులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె స్టేషన్ ఆవం ణ, పరిసర ప్రాంతాలు నివాస సముదాయాల పరిశుభ్రతను పరి శీలించారు. అనంతరం అధికారులతో మాట్లా డుతూ, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను ఓపికగా వినాలని సూచించారు. చట్టప్రకారం బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకో వాలని, బాధితుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

- మాదకద్రవ్యాలపై కఠిన వైఖరి

గంజాయి ఇతర మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో కొందుర్గును పూర్తిస్థాయి గంజాయి రహిత ప్రాంతంగా మార్చడమే తమ లక్ష్యమని తెలిపారు.

- నిరంతర నిఘా -- పటిష్ట గస్తీ...

నేరాల ముందస్తు నివారణలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరంతర గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. మూసిఉన్న పరిమితి కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని సూచించారు. నూతన సాంకేతిక వ్యవస్థ వినియోగంపై సిబ్బంది పరిజ్ఞానాన్ని ఆమె పరిశీలించారు. ప్రతి గ్రామంలో అంతర్రాజ మోసాలు, సాంకేతిక నేరాల పట్ల ప్రజలకు చైతన్యం కలిగించాలని ఆదేశించారు.

- సిబ్బందికి వ్యక్తిగత క్రమశిక్షణ సూచనలు...

సిబ్బంది వృత్తిగత విధులతో పాటు వ్యక్తిగత జీవితానికి సమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. ఆన్‌లైన్ జూదం, వ్యసనంగా మారే గేమ్‌లు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ స్టేషన్ ఇన్చార్జ్ వరప్రసాద్, సహాయ నిరీక్షకులు ఛత్రియా, ప్రధాన కానిస్టేబుల్ శ్రీనివాస్, రాతకోతల అధికారి రాజేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జర్మనీలో ఉద్యోగమని చెప్పి ఓ యువకుడి చేతికి కత్తి ఇచ్చారు.. కాంగ్రెస్ సర్కార్ మరో స్కాంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న టామ్ కామ్ స్కామ్ ను బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ టామ్‌కామ్ గురించి టామ్‌టామ్ చేస్తూ రోజూ మంత్రి వివేక్ వెంకటస్వామి తిరుగుతున్నారు. ఆయన దక్షిణ కొరియా పోతున్నారు.. జపాన్ పోయారు.. మొన్ననే జర్మనీ కూడా పోయొచ్చారు.. మరి జర్మనీకి వాళ్ల ఫ్రీగా అయితే పోరు.. ప్రభుత్వ ఖర్చుతో ప్రజల కష్టార్జితంతో మంత్రి, ఆయనతోపాటు కొంతమంది అధికారులు వైట్ పాస్‌పోర్టుతో ప్రభుత్వ ఖర్చుతో వీళ్లు విదేశాలకు పోయి వస్తారు.. దీనికి కోట్ల రూపాయలు ఖర్చు ఉంటయ న్నారు.ఈ టామ్ కామ్ సంగతేంటి.. వీళ్లకు జరిగిన బాధేందనేది తెలంగాణ ప్రజల ముందర ఏకరువు పెట్టాల్సిన సమయం ఆసన్న మైంది..తెలంగాణలో నిరుద్యోగులు దాదాపు 40 లక్షల మంది ఉన్నారు.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ చూస్తూ మీకర్థమవు



తుంది. గ్రాడ్యుయేషన్ లేకున్నా కూడా ఉద్యోగాలకు అప్లై చేసుకున్న వాళ్లు 20 లక్షల వరకు ఉంది. ఏ ప్రభుత్వం కూడా అందరికీ అన్ని ఉద్యోగాలు కల్పించలేదు.ఒక ఉద్యోగం అని చెప్పి మరో ఉద్యోగం ఇప్పించి..ఇంజినీర్ ఉద్యోగాలని చెప్పి యువకులను జర్మనీకి పంపించి మటన్ షాపులో పని చేయిస్తున్నారు. పేరిట నిరుద్యోగుల నుంచి మంత్రి వివేక్ వెంకటస్వామి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విదేశాలకు పంపించాలనే ఉద్దేశంతో 2014లో ఎంబీజీవీ ఏర్పాటు చేశారు. ఒక ఉద్యోగం అని చెప్పి మరో ఉద్యోగం ఇప్పించి బ్రోకర్లు అందరినీ మోసం చేస్తున్నారని, ఇవన్నీ జరగకూడదనే గత ప్రభుత్వం ఈ సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. జర్మనీలో ఉద్యోగాలు, వాటికి కావాల్సిన నైపుణ్యాల గురించి ఎంబీజీవీ ఇటీవల ప్రకటనలు ఇచ్చింది. ప్రకటనలు రాగానే వందలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఉచితంగా కల్పించాల్సిన అవకాశాల కోసం ఒక్కో నిరుద్యోగి నుంచి రూ.4.10 లక్షలు వసూలు చేశారు. ఈ నిరుద్యోగులతో ఎంబీజీవీ పేరు లేకుండా ఖీఅతీ కొతీవవి అనే సంస్థ పేరు మీద ఉన్న అగ్రిమెంట్లపై సంతకాలు చేయించారు. 200 మంది దగ్గర డబ్బులు వసూలు చేసి కనీసం 10 మందిని కూడా జర్మనీకి పంపించలేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఒక నిరుద్యోగ యువకుడికి వెళ్లాకకట్ చేయాలని అతని చేతికి కత్తి ఇచ్చారుఅక్కడికి వెళ్లిన యువకులందరిదీ ఇదే పరిస్థితి. వివేక్ వెంకటస్వామి తన కొడుకు గడ్డం వంశీకృష్ణను కూడా ఇలాగే పంపిస్తాడా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం

హైదరాబాద్, అక్టోబర్ 29: బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికా రులతో కలిసి హైదరాబాద్‌తో పాటు



వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైస్ ఇల్లీగల్ బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్టాక్‌కు మించి బియ్యం నిల్వ చేస్తే కేసులు పెడతామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రైస్ మిల్లర్స్, హోల్ సేలర్స్, రీటైలర్స్‌ను పిలిచి బియ్యం ధరలు తగ్గించాలని చెప్తున్నామని అన్నారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయన్న దానిపై స్టడీ చేస్తున్నామని.. బియ్యం ధరలు తగ్గించని వారిపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 28 ఎల్ఎమ్‌టీ స్టాక్స్ ఉన్నాయని తెలిపారు. 25 కేజీలకు బదులు 23, 24 కేజీల రైస్ బ్యాగ్‌లను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని.. అలాంటి వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. చిన్నారులకు తీవ్ర గాయాలు



హైదరాబాద్, :
హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆటోనగర్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ హైకోర్టు కాలనీ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. హయత్‌నగర్ రంగనాయకుల గుట్టకు చెందిన వంశీ, వాణి దంపతులు ఇద్దరు పిల్లలతో బైకుపై ఎల్బీనగర్ వైపు ప్రయాణిస్తుండగా ఓ కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి ఇద్దరు చిన్నారులు గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడ్డారు.ఈ ఘటనలో చిన్నారులు మాన్విశ్ (2), యుగ్విశ్ (ఏడాదిన్నర)కు తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారుల తలకు గాయాలు, చెవుల నుంచి రక్తస్రావం అయినట్లు తెలుస్తోంది. బీటెక్ విద్యార్థి నితిన్ కారు నడుపుతున్నట్లు సమాచారం. కారులో నితిన్‌తో పాటు మరో ఇద్దరు స్నేహితులు ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందగానే ఘటనాస్థలికి వనస్థలిపురం పోలీసులు చేరుకున్నారు. ఈ ప్రమాదంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చిన్నారుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై అధికారిక వివరాలు తెలియాల్సి ఉంది.

102 ఉద్యోగాలకు టీజీపీఎస్సీ నుంచి కొత్త నోటిఫికేషన్


హైదరాబాద్ :
తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఆర్థిక, గణాంక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 102 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. వీటిలో మండల ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఎంపీఎస్ఓ), డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులు ఉన్నాయి. అక్టోబర్ 30 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుండగా, నవంబర్ 27 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.అర్హతలు, వయోపరి మితి, ఫీజు వివరాలు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, వయోపరిమితి, ఫీజు వివరాలను టీజీపీఎస్సీ స్పష్టంగా వెల్లడించింది. స్టాటిస్టిక్స్‌ను ప్రధాన సబ్జెక్టుగా చదివి డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు మాత్రమే ఈ ఉద్యోగాలకు అర్హులు. వయోపరిమితి విషయానికొస్తే, 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయసు కనీసం 18 ఏళ్ల నిండి, 44 ఏళ్లకు మించకూడదు. అయితే,



ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు వంటి రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయి. దరఖాస్తు రుసుముగా ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.1000 చెల్లించాల్సి ఉండగా, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.500గా నిర్ణయించారు.ఆకర్షణీయమైన వేతనం.. కీలకమైన బాధ్యతలు ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఆకర్షణీయమైన వేతన స్కేలుతో పాటు సమాజంలో కీలక పాత్ర పోషించే అవకాశం లభిస్తుంది. కమిషన్ ప్రకటించిన ప్రకారం, ఉద్యోగంలో చేరిన వారికి నెలవారీ వేతనం రూ.36,750 నుంచి రూ.1,06,990 వరకు ఉంటుంది. ప్రభుత్వ పథకాల ప్రణాళిక, అమలులో ఈ పోస్టులది కీలక పాత్ర. మండల స్థాయిలో ప్రభుత్వానికి అవసరమైన గణాంకాలను సేకరించడం, వాటిని విశ్లేషించడం, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదించడం వంటివి వీరి ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి.పరీక్ష విధానం.. ముఖ్యమైన తేదీలు ఈ పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్షను జనవరి నెలలో నిర్వహించేందుకు కమిషన్ సన్నాహాలు చేస్తోంది. పరీక్షకు వారం రోజుల ముందుగా అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అక్టోబర్ 30న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నందున, ఆసక్తిగల అభ్యర్థులు చివరి తేదీ అయిన నవంబర్ 27 వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కమిషన్ సూచించింది. జోన్ల వారీగా ఖాళీలు, సిలబస్, పరీక్ష విధానం వంటి పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు. ఏవైనా మార్పులు ఉంటే, వాటిని కమిషన్ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే వెల్లడిస్తుంది.

హైదరాబాద్‌లో కమ్ముకుంటున్న చిమ్మచీకట్లు - ఈ నగరానికి ఏమైంది?

హైదరాబాద్ : కాలనీలు, ముఖ్యమైన? రహదారులు అనే తేడా లేకుండా హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో చిమ్మచీకట్లు నెలకొంటున్నాయి. క్యూర్ (కోర్? అర్బన్ రీజియన్) పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో వీధిలైట్ల నిర్వహణకు సంబంధించిన టెండర్?ను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లే ఈ సమస్యకు ప్రధాన కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు, గంజాయి బ్యాచ్?ల ఆగడాలు, చోరీలు, దారి దోపిడీలు, ఆకతాయిల వేధింపులు వెలుగు చూస్తున్న సమస్యపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' క్షేత్రస్థా యి పరిశీలన కథనం.రెండేళ్లుగా అంధకారమే హైదరా బాద్ నగరంలో 29 మే 2017 నుంచి ఏప్రిల్ 2024 వరకు కాంట్రా క్టులో భాగంగా ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వీధిలైట్ల నిర్వహణను చూసింది. టెండర్ గడువు పూర్తయ్యాక మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిళ్ల వారీగా కాంట్రాక్టర్లను నియమించుకుని అధికారులు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తు న్నారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు సమయంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను జీహెచ్ఎంసీ తిరిగి వారి మాతృ సంస్థకు పంపింది. సివిల్ ఇంజినీర్లకు అదనపు బాధ్యతగా వీధి లైట్ల నిర్వహణను అప్పగించడంతో వారు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. నిర్వహణ చూడటానికి అవసరమైన పరికరాల



కొనుగోలు చేయడం కూడా నిలిచిపోయింది. ఎందుకు కొనట్లేదని ఇంజినీర్లను వివరణ కోరితే, కొత్త నిర్వహణ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు.గంజాయి ముఠాలుసీతాఫల్‌మండి జంక్షన్? నుంచి ఇఫ్లూ(ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) మీదుగా తార్నాక, ఓయూ రోడ్లపై ఒక్క లైటూ వెలగట్లేదు. అదే అదనుగా ఇక్కడ యువకులకు గంజాయి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, తాగిన మత్తులో కొందరు రోడ్లపై వాహనాలు వెళుతున్న క్రమంలో నానా హంగామా చేస్తున్నారంటూ స్థానికులు తీవ్రంగా గగ్గోలు పెడుతున్నారు.బేగంపేట మారిగోల్డ్ హోటల్ నుంచి సత్యం సినిమా టాకీస్ వరకు, బేగంపేట ఫ్లైఓవర్? నుంచి సికింద్రాబాద్ వరకు ప్రధాన రహదారిపై ఏ మాత్రం లైట్లు వెలగట్లేదు. సుచిత్ర హైవేపై దిగి, కాలినడకన డెయిరీఫామ్ రోడ్డుకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రోడ్డు అంధకారంగా మారింది.అశోక్‌నగర్, ముషీరాబాద్ ఎక్స్‌రోడ్డు జంక్షన్?, రాంనగర్ రహదారిలో ఆర్నెల్లుగా లైట్లు వెలగట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మాదాపూర్ వరకు పూర్తిగా చీకటిగా ఉంటోంది. ఆర్టీసీ క్రాస్? రోడ్డు స్టీలు వంతెన, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 స్టీలు బ్రిడ్జి, దుర్గం చెరువు బ్రిడ్జిపైనా చీకటిగానే ఉంటోంది. హిమాయత్‌నగర్-నారాయణగూడ, వైఎంసీఏ గ్రౌండ్-కోఠి, రాణిగంజ్-సికింద్రాబాద్, బషీర్‌బాగ్, బర్కత్‌పురా, చిలకగూడ ఎక్స్‌రోడ్డు నెలల తరబడి చీకటిమయంలోనే ఉన్నాయి.9 వేల ఫిర్యాదులుజీహెచ్?ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్? కార్పొరేషన్ల పరిధిలో వీధి దీపాలపై 9 వేల ఫిర్యాదులు పెండింగులో ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రజావాణి ఎక్స్ 'మైక్యూర్ మొబైల్ యాప్'లో వచ్చే వినతులను కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో లైమర్లు లేకపోవడంతో 24 గంటల పాటు లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మాన్యువల్‌గా లైట్లను వెలిగించాల్సిన ప్రాంతాలకు సంబంధించిత లైన్‌మెన్లు వెళ్లడం లేదు.

రంగారెడ్డి జిల్లాలో విషాదం.. ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్.. యువకుడి మృతి



రంగారెడ్డి, అక్టోబర్ 29: నగరంలోని మహేశ్వరం పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. విప్రో కంపెనీ సమీపంలో ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును బైక్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కేసీ తండాకు చెందిన రాహుల్ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో యువకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న అతడి బంధువులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అనంతరం మహేశ్వరం ఆర్టీసీ డిపో వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ ఘటనతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సమాచారం అందుకున్న ఎస్సై ధనుంజయ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదంలో మృతి చెందిన రాహుల్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతిపై బంధువులు ఆందోళన వ్యక్తం చేయడంతో పోలీసులు జోక్యం చేసుకుని వారికి సర్దిచెప్పారు. దీంతో ఆందోళన సద్దుమణిగింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నల్లగొండ జిల్లాలో గన్ ఫైర్.. బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌పై కేసు

నల్లగొండ, అక్టోబర్ 29:
దసరా పండుగ సందర్భంగా శమీపూజ నిర్వహిస్తుండగా గాల్లోకి కాల్పులు జరిపిన ఘటన నల్లగొండ జిల్లాలో కలకలం రేపింది. నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ చింతల సోమయ్య మూడు రౌండ్ల పాటు గాల్లోకి కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన విషయం ఆలస్యంగా



వెలుగులోకి వచ్చింది. కాల్పుల ఘటనపై గ్రామానికి చెందిన ఓ వ్యక్తి డీజీపీకి ఫిర్యాదు చేశారు. పండుగ సందర్భంగా శమీపూజ నిర్వహించే సమయంలో తుపాకీతో కాల్పులు జరిపినట్లు వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేపట్టారు.ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆర్మ్ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. కాల్పులకు ఉపయోగించిన రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. గతంలోనూ చింతల సోమయ్య గ్రామస్తులతో పాటు పలువురిని తుపాకీ చూపించి బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయని సమాచారం. ఈ ఆరోపణలకు సంబంధించిన పూర్తి వివరాలు, కాల్పుల ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీ అనేది గతం

హైదరాబాద్ :ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో పేపర్ లీకేజీలు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, మాజీ ఐఏఎస్ బుర్రా వెంకటేశం తెలిపారు. గ్రూప్-1, 2, 3, 4 ఉద్యోగాల్లో డిస్ట్రిక్టివ్? ఉన్నవి తప్ప మిగతా అన్నీ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత పరీక్షల (సీబీఆర్‌టీ) విధానంలో జరుగుతాయని వెల్లడి ంచారు. ఈటీవీ భారత్? ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను ఆయన పంచుకున్నారు. ఫలితాల వెల్లడి వరకు సంస్కరణలు అమలు దేశంలోని వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లను అధ్యయనం చేసి క్వశ్చన్? పేపర్ తయారీ నుంచి ఫలితాల వెల్లడి వరకు సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్ వెలువరించిన తరువాత అప్లై



చేసేందుకు నెలరోజుల గడువు ఇస్తు న్నామని, సన్నద్ధతకు మరో రెండునెలలు అవకా శం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకసారి పరీక్షల తేదీలు ప్రకటించిన తరువాత 25 రోజుల్లో పూర్తిచేసి, దరఖాస్తు గడువు ముగిసిన తరువాత మూడునెలల్లోగా ప్రక్రియ పూర్తిచేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు వెంకటేశం వివరించారు.దాదాపు 9 నెలల్లో పూర్తి చేస్తేంకేవలం ఒకే పరీక్ష పెట్టే విధానంలోనైతే నియా మ కాలు మూడునెలల్లో, ప్రిలిమ్స్-మెయిన్స్ విధానంలో ఆరునెలల్లో, వీటికీ తోడుగా ఇంటర్వ్యూ ఉంటే నియామకాల ప్రక్రియ దాదాపు తొమ్మిది నెలల్లో పూర్తవుతాయని చెప్పారు. ప్రస్తుతానికి డిగ్రీ లెక్చరర్ పోస్టులకు ఇంటర్వ్యూలు ఉన్నందున వీటిని మూడు స్టేజీలలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. వేర్వేరు విద్యార్హతలున్న పోస్టులకు వేర్వేరు ప్రకటనలు ఇచ్చి తద్వారా న్యాయ వివాదాల ప్రక్రియతో ఆలస్యమయ్యే అవకాశాలు తగ్గిస్తున్నట్లు స్పష్టం చేశారు."పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించాలని లక్షల మంది రాసినా అందులో కొందరికే ఉద్యోగాలు వస్తాయి. ఆయా పోటీపరీక్షలో ప్రతిభ చూపి ఉద్యోగాలు పొందలేకపోయిన టాప్-10 మెరిట్ అభ్యర్థులకు ప్రభుత్వ రంగ, ప్రైవేటు రంగ సంస్థలు తమ అవసరాల మేరకు వారి నుంచి ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం. వారికి కూడా ఉద్యోగులను రిక్రూట్‌మెంట్ చేసుకునేందుకు చాలా పెద్ద ప్రాసెస్ ఉంటుంది. చాలా ఖర్చుతో కూడుకుని ఉంటుందో బుర్రా వెంకటేశం స్పష్టం చేశారు. ఒకేరోజున రెండు వేర్వేరు నియామక సంస్థల పోటీ పరీక్షలు ఉంటే ఆయా పరీక్షలు రాసే అభ్యర్థులకు ప్రత్యామ్నాయ తేదీల్లో పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికే ఏఈఈ పరీక్షలకు ఈ వెసులుబాటు ఇచ్చినట్లు గుర్తుచేశారు. రాతపరీక్ష ముగిసిన మూడు వారాల్లో ఫైనల్? రిజల్ట్? వెల్లడిస్తామని ఉద్యోగ ప్రకటన జారీ నుంచి ఫలితాల వెల్లడి వరకు రకరకాల సంస్కరణలు అమలు

జనరల్ న్యూస్

మోలినెక్స్‌కు భారీ ధర! ఎవరు ఎంతకు అమ్ముడయ్యారంటే?



కోచిలో జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ (2027 మినీ వేలంలో తొలి రౌండ్లలో పలు కీలక కొనుగోళ్లు జరిగాయి. ముఖ్యంగా యూపీ వారియర్జ్ (భారీ కొనుగోలుతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆస్ట్రేలియా కెప్టెన్, ఎడమచేతి వాటం స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ ను రూ.1.10 కోట్లకు సొంతం చేసుకుంది. ఆమె కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (కూడా పోటీ పడింది.వేలానికి ముందు యూపీ వారియర్జ్ వద్ద రూ.3.75 కోట్ల భారీ పర్స్ ఉంది. జట్టులో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అనుభవజ్ఞురాలైన మోలినెక్స్‌ను దక్కించుకోవడం జట్టుకు కీలక కొనుగోలుగా మారింది. మోలినెక్స్ రూపంలో అంతర్జాతీయ స్థాయి స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకొచ్చింది.ఇక భారత బ్యాటర్ కిరణ్ నగ్విరే కూడా భారీ ధర దక్కించుకుంది. ఆమె కోసం ఢిల్లీ క్యాపిటల్స్ , ముంబై ఇండియన్స్ మధ్య పోటీ జరిగింది. చివరకు ఢిల్లీ రూ.75 లక్షలకు నగ్విరేను సొంతం చేసుకుంది.గుజరాత్ జెయింట్స్ కూడా రెండు కీలక కొనుగోళ్లు చేసింది. వికెట్ కీపర్-బ్యాటర్ జీ. కామలిని (ను రూ.40 లక్షలకు కొనుగోలు చేసింది. ఐర్లాండ్ ఆల్‌రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్)కు రూ.30 లక్షలు చెల్లించింది.యూపీ వారియర్జ్ మరోసారి చురుకుగా వ్యవహరించింది. భారత స్పిన్నర్ స్నేహ్ రాణా ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్రేస్ హారిస్ లను చెరో రూ.30 లక్షలకు దక్కించుకుంది. తర్వాత సుష్మా వర్మ ను కూడా రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది.కోచిలో జరిగిన ఈ వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ (వీబఎఖిఅ ×అఒఖిఅం), ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్జ్, గుజరాత్ జెయింట్స్ పాల్గొన్నాయి. వేలానికి ముందు మొత్తం 27 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. సుమారు 150 మంది ఆటగాళ్లు వేలం జాబితాలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది.మొత్తంగా తొలి రౌండ్‌లో యూపీ వారియర్జ్ వ్యూహం ప్రత్యేకంగా నిలిచింది. మోలినెక్స్‌తో పాటు స్నేహ్ రాణా, గ్రేస్ హారిస్, సుష్మా వర్మలను దక్కించుకుంది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కిరణ్ నగ్విరేను సొంతం చేసుకుంది.అంతర్జాతీయ అనుభవం ఉన్న ఆటగాళ్లకు కూడా ప్రతిసారి భారీ డిమాండ్ ఉండదని ఈ వేలం మరోసారి చూపించింది. అందుబాటులో ఉన్న పర్స్, జట్టులో ఖాళీలు, అవసరాలకు అనుగుణంగా ఫ్రాంచైజీలు తమ

ఫ్లిప్‌కార్ట్ దీపావళి సేల్.. ఐఫోన్ 17, శాంసంగ్ గా25 ఫోన్‌లపై భారీ తగ్గింపు!



దీపావళి పండుగ సందర్భంగా ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ 'ఫ్లిప్‌కార్ట్ బిగ్ బ్యాంగ్ దీపావళి సేల్ 2026' పేరుతో ఒక కొత్త సేల్‌ను ప్రకటించింది. దీని ప్రకారం, 2026 అక్టోబర్ 28 నుండి ఐఫోన్ 17, శాంసంగ్, వివో, ఒప్పో, పోకో, రియల్‌మీ, మోటరోలా వంటి కంపెనీల స్మార్ట్‌ఫోన్‌లను తగ్గింపు ధరలకు కొనుగోలు చేయవచ్చు.

ఫ్లిప్‌కార్ట్ దీపావళి సేల్:ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది. స్మార్ట్‌ఫోన్‌లు మాత్రమే కాకుండా, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇతర వస్తువులు కూడా అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా, ఎస్‌బిఐ క్రెడిట్, డెబిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేసిన వస్తువులపై 10 శాతం వరకు తక్షణ తగ్గింపు లభిస్తుంది. ఈ ఆఫర్ కార్డు ద్వారా చేసే ఈఎంఐ లావాదేవీలకు కూడా వర్తిస్తుంది. అదనంగా రూ. 2 లక్షల వరకు రుణ సౌకర్యం మరియు వడ్డీ లేని ఈఎంఐ సౌకర్యం అందించబడుతుంది. ఫ్లిప్‌కార్ట్ పే లేటర్ సేవను ఉపయోగించే వారికి రూ. 1,000 అదనపు తగ్గింపు లభిస్తుంది.టిక్‌టాక్ డీల్స్ పేరుతో ప్రతి గంటకు కొత్త ఆఫర్‌లు ప్రవేశపెట్టబడతాయి. దీనికి అదనంగా రోజులోని నిర్దిష్ట సమయాల్లో ప్రత్యేక ఆఫర్‌లు అందుతాయి. దీని ప్రకారం పండుగ హాట్ ఐటమ్స్ అమ్మకాలు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు, ప్రైస్ క్రాష్ ఐటమ్స్ సాయంత్రం 7 నుండి 8 గంటల వరకు, బిగ్ బ్యాంగ్ అవర్స్ సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు, ఫైర్‌క్రాకర్ డీల్స్' రాత్రి 8 నుండి 10 గంటల వరకు ప్రారంభమవుతాయి.తగ్గింపు ధరలో స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులో..ఈ సేల్‌లో భాగంగా ఐఫోన్ 17, శాంసంగ్ గెలాక్సీ గా25 ఖీజు, మోటరోలా ఎడ్జ్ 70 ప్రో, నథింగ్ ఫోన్ వంటి ఫ్లాగ్‌షిప్ మోడళ్లతో పాటు, ఒప్పో ఖ14ఇ 5+, వివో ం5 లైట్, పోకో శ8 పవర్, రియల్‌మీ గా4 పవర్ 5+, మోటో +37 పవర్, బోల్డ్ ఏస్, ూఅం నోవా 2 పవర్ 5+, ూఅం నోవా 2 నియో, నవీన వైబ్ 2 5+ వంటి మిడ్-రేంజ్, బడ్జెట్ మోడళ్లను కూడా అందిస్తున్నట్లు ఫ్లిప్‌కార్ట్ ధృవీకరించింది. ఈ ఫోన్‌లు తగ్గింపు ధరలకు లభిస్తాయని ప్రకటించింది.ల్యాప్‌టాప్‌లపై కూడా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించబడ్డాయి. దీని ప్రకారం, ూ 15 ల్యాప్‌టాప్ మరియు నిమోడల్, రకం, బ్యాంకు ఆఫర్, ఎక్స్ఛేంజ్ నిబంధనలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, ఆర్డర్ ఇచ్చే ముందు ఆఫర్‌లు మరియు నిబంధనలను జాగ్రత్తగా తనిఖీ చేయడం మంచిది. శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 సిరీస్‌పై డిస్కౌంట్లు అందించబడతాయి. వీటి డిస్కౌంట్ల వివరాలు సేల్ ప్రారంభమైనప్పుడు ప్రకటిస్తారు. కొనుగోలు చేసే ముందు తెలుసుకోవాల్సిన విషయాలు:బ్యాంకు ఆఫర్లు, పాత ఫోన్‌లను మార్చుకోవడానికి ఇచ్చే ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, డైరెక్ట్ డిస్కౌంట్‌లను కలపడం ద్వారా మీరు మరింత ఆదా చేసుకోవచ్చు. అయితే, ప్రతి ఉత్పత్తి తుది ధర దాప్రకటించింది. ల్యాప్‌టాఎ ్‌లపై కూడా ప్రత్యేక ఆఫర్లు ప్రకటించబడ్డాయి. దీని ప్రకారం, ూ 15 ల్యాప్‌టాప్ మరియు ని

ఆ నలుగురు సీనియర్ ఆటగాళ్లకు బీసీసీఐ షాక్..



న్యూజిలాండ్ పర్యటన కోసం బీసీసీఐ వన్డే, టెస్టు జట్లను ప్రకటించింది. టీ20 జట్టును అంతకుముందే వెల్లడించింది. ఈ ఎంపికల్లో కొందరు సీనియర్ ఆటగాళ్లకు వన్డే జట్టులో చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా మహమ్మద్ షమీ, రవీంద్ర జడేజా, యుజ్వేంద్ర చాహల్, భువనేశ్వర్ కుమార్ విషయంలో అభిమానులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. వచ్చే ఏడాది జరగనున్న 2027 వన్డే ప్రపంచకప్‌కు భారత జట్టును సిద్ధం చేసే క్రమంలో ఈ ఎంపికలు కీలకంగా మారవచ్చు. అయితే జట్టులో చోటు దక్కలేదని ఆటగాళ్ల కెరీర్ ముగిసిపోయిందని ఇప్పుడే చెప్పలేం. వారి ఫిట్‌నెస్, ప్రదర్శన, భవిష్యత్తులో జరిగే ఎంపికలపై అవకాశాలు ఆధారపడి ఉంటాయి.భారత జట్టు తరపున కీలక మ్యాచ్‌ల్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన మహమ్మద్ షమీకి న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన వన్డే, టెస్టు జట్లలో చోటు దక్కలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌లో షమీ అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిం చాడు. ఆ టోర్నీలో కేవలం ఏడు మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. తాజా ఎంపికలకు ముందు రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో ఐదు వికెట్లు తీసినట్లు వచ్చిన నివేదికలు కూడా అతడి ఫామ్‌పై చర్చకు కారణమయ్యాయి. అయినప్పటికీ న్యూజిలాండ్ పర్యటనకు అతడిని ఎంపిక చేయలేదు. వయసు, ఫిట్‌నెస్, బౌలింగ్ సామర్థ్యం, భవిష్యత్తు ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని సెలెక్టర్లు నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. అయితే షమీ 2027 ప్రపంచకప్ ప్రణాళికల్లో లేడని బీసీసీఐ అధికారికంగా ప్రకటించలేదు.టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో అవకాశం దక్కలేదు. దీంతో అతడి వన్డే భవిష్యత్తుపై చర్చ మొదలైంది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. మూడు విభాగాల్లోనూ జట్టుకు ఉపయోగపడే ఆటగాడిగా జడేజాకు గుర్తింపు ఉంది. అయినా తాజా వన్డే ఎంపికల్లో అక్షర్ పటేల్, నమన ధీర్ వంటి ఆటగాళ్లకు చోటు కల్పించారు. అయితే జడేజాను పూర్తిగా పక్కన పెట్టారని భావించడం సరికాదు. బీసీసీఐ ప్రకటించిన టెస్టు జట్టులో అతడికి స్థానం లభించింది. అంటే ప్రస్తుతం వన్డే ప్రణాళికల్లో అతడికి అవకాశం ఇవ్వకపోయినా, టెస్టు ఫార్మాట్‌లో మాత్రం జట్టు ప్రణాళికల్లో కొనసాగుతున్నాడు. 2027 ప్రపంచకప్‌కు ముందు జరిగే మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల ప్రదర్శనను బట్టి పరిస్థితులు మారే అవకాశం ఉంది.

భారత స్పిన్ బౌలర్ యుజ్వేంద్ర చాహల్ కూడా న్యూజిలాండ్ పర్యటన కోసం ప్రకటించిన జట్లలో చోటు దక్కించుకోలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో చాహల్ తన లెగ్ స్పిన్‌తో ఎన్నోసార్లు ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. మధ్య ఓవర్లలో వికెట్లు తీసే సామర్థ్యం అతడి ప్రత్యేకత. అయితే ఇప్పుడు జట్టులో స్పిన్ బౌలింగ్‌కు పోటీ పెరిగింది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, ఇతర స్పిన్నర్లు సెలెక్టర్ల పరిశీలనలో ఉన్నారు. చాహల్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు వీడ్కోలు పలికినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో అతడి అంతర్జాతీయ భవిష్యత్తుపై మరింత చర్చ జరుగుతోంది. అయినా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌కు దూరమవడం అంటే వన్డేలు, టీ20లకు కూడా వీడ్కోలు పలికినట్లుకాదు. చాహల్ మళ్లీ జట్టులోకి రావాలంటే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తన ఫామ్‌ను నిరూపించుకోవాల్సి ఉంటుంది.టీ20ల్లో అవకాశం రావడం సానుకూల పరిణామమే అయినా, వన్డేల్లో చోటు దక్కాలంటే ఆ ఫార్మాట్‌కు అవసరమైన ప్రదర్శనతో సెలెక్టర్లను ఆకట్టుకోవాలి.

దలాల్ స్ట్రీట్‌లో జియో సునామీ.. 21శాతం ప్రీమియంతో గ్రాండ్ ఎంట్రీ! ఒక్కో షేరుపై లాభం తెలిస్తే..



భారతీయ స్టాక్ మార్కెట్లో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న జియో ప్లాట్‌ఫారమ్స్ ఐపీఓ లిస్టింగ్ అత్యంత అట్టహాసంగా జరిగింది. ముఖేష్ అంబానీ నేతృత్వంలోని డిజిటల్ అండ్ టెలికాం దిగ్గజం జియో షేర్లు బుధవారం నాటి ట్రేడింగ్‌లో మదుపరుల అంచనాలను అందుకుంటూ దాదాపు 21 శాతానికి పైగా ప్రీమియంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లలో గ్రాండ్‌గా లిస్ట్ అయ్యాయి.ఆకట్టుకున్న లిస్టింగ్ ధరఐపీఓలో జియో షేరు తుది ధరను రూ. 1,119 గా నిర్ణయించగా, ఎక్స్ఛేంజ్‌లలో రూ. 1,357 ప్రారంభ ధర వద్ద షేర్లు ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. అంటే ఒక్కో షేరుపై ఇన్వెస్టర్లకు రూ. 238 కి పైగా లిస్టింగ్ లాభం లభించింది. ఇష్యూ పరిమాణం రూ. 30,213 కోట్లు ఉన్నప్పటికీ, మార్కెట్లో లభించిన ఈ తరహా ధృడమైన ప్రీమియం ఇన్వెస్టర్ల బలమైన విశ్వాసానికి నిదర్శనమని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లిస్టింగ్ అనంతరం ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ మరింత పెరిగి దేశంలోనే అతిపెద్ద కంపెనీల సరసన నిలిచింది.విశ్లేషకుల అభిప్రాయం: దీర్ఘకాలిక సంపద సృష్టి!జియో ప్లాట్‌ఫారమ్స్ లిస్టింగ్ గెయిన్స్‌పై మార్కెట్ అనలిస్టులు, ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు అత్యంతమొత్తానికి, జియో ప్లాట్‌ఫారమ్స్ లిస్టింగ్ భారతీయ ప్రాథమిక మార్కెట్ చరిత్రలో మరొక సఫలీకృత అధ్యాయంగా నిలిచింది. డిజిటల్ విప్లవంలో భాగస్వామ్యం కావాలనుకునే నిరంతర పెట్టుబడిదారులకు జియో ఒక మజబూతైన వేదికగా కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేస్తున్నాయి. షార్ట్ టర్మ్ ట్రేడర్లు లిస్టింగ్ ద్వారా వచ్చిన లాభాలను కొంతమేర స్వీకరించవచ్చని, కానీ దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు మాత్రం ఈ షేరును పోర్ట్‌ఫోలియోలో కొనసాగించవచ్చని సూచిస్తున్నారు. దేశవ్యాప్తం గా 5+ సేవలు వేగంగా విస్తరించడం, కస్టమర్ యావరేజ్ రెవెన్యూ పెరగడం, జియో ఎయి ర్‌ఫైబర్ తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ సేవల వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు కంపెనీ ఆదాయానికి ప్రధాన చోదకాలుగా మారనున్నా యి.మొత్తానికి, జియో ప్లాట్‌ఫారమ్స్ లిస్టింగ్ భారతీయ ప్రాథమిక మార్కెట్ చరిత్రలో మరొక సఫలీకృత అధ్యాయంగా నిలిచింది. డిజిటల్ విప్లవంలో భాగస్వామ్యం కావాల నుకునే నిరంతర పెట్టుబడిదారులకు జియో ఒక

6 ఓవర్లు.. 6గురు ఆటగాళ్లు.. పాక్‌తో పోరుకు సిద్ధమైన భారత్..



క్రికెట్ అభిమానులకు మరో ప్రత్యేకమైన టోర్నీ సందడి చేయబోతోంది. హాంకాంగ్ సిక్సెస్ 2026 (2026) అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు జరగనుంది. వేగవంతమైన ఆరు ఓవర్ల ఫార్మాట్ ఈ టోర్నీకి ప్రధాన ఆకర్షణ. భారత్ జట్టులో ఐపీఎల్ అనుభవం ఉన్న పలువురు ఆటగాళ్లు బరిలోకి దిగనున్నారు. మనిషివా.. రోబోవా.. అభిషేక్ క్యాచ్ కోసం గాల్లోకి అలా9 ఫోర్లు, 11 సిక్స్‌లు.. 38 బంతుల్లో అభిషేక్ కోహ్లీ, రోహిత్ రికార్డులు బద్దలు కొట్టిన కాటేరమ్మ కొడుకు.. లిస్ట్‌లో తొలి ప్లేయర్‌గా నయా హిస్టరీ..!

హాంకాంగ్ సిక్సెస్ 2026 రూల్స్..


-- ఒక్కో జట్టులో ఆరుగురు ఆటగాళ్లు ఉంటారు.-- ఒక్కో ఇన్నింగ్స్ గరిష్ఠంగా 6 ఓవర్లు.-- వికెట్ కీపర్ మినహా మిగతా ప్రతి ఫీల్డర్ ఒక్కో ఓవర్ బౌలింగ్ చేయాలి.-- ఐదు వికెట్లు పడితే చివరి బ్యాటర్ కొనసాగుతాడు. ఐదో బ్యాటర్ రన్నర్‌గా ఉంటాడు.-- 50 పరుగులు చేసిన బ్యాటర్ రిటైర్ కావాలి. మిగతా బ్యాటర్లు ఔట్ లేదా రిటైర్ అయిన తర్వాత తిరిగి బ్యాటింగ్ చేయవచ్చు.

-- ఒక్క మ్యాచ్‌ను 45 నిమిషాల్లో పూర్తి చేయాలి.టోర్నీ ఫార్మాట్..12 జట్లను నాలుగు పూల్స్‌గా విభజించారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, హాంకాంగ్ చైనాపూల్ దీ: శ్రీలంక, బంగ్లాదేశ్, స్కాట్లాండ్‌పూల్ జ: భారత్, పాకిస్థాన్, యూఏఈపూల్ ణ: దక్షిణాఫ్రికా, అఫ్గానిస్థాన్, ఒమన్‌ప్రతి పూల్‌లో రౌండ్ రాబిన్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతాయి. ప్రతి పూల్‌లో అగ్రస్థానంలో నిలిచే రెండు జట్లు కప్ ఖెఖ్రోలియా ఉన్నారు.భారత్ తొలి మ్యాచ్ అక్టోబర్ 30న పాకిస్థాన్‌తో ఉదయం 11:45 గంటలకు జరగనుంది. అక్టోబర్ 31న ఉదయం 8:05 గంటలకు యూఏఈతో భారత్ తలపడుతుంది.గత విజేతలు..

హాంకాంగ్ సిక్సెస్ చరిత్రలో పాకిస్థాన్, ఇంగ ్లండ్, దక్షిణాఫ్రికా విజయాల్లో ముందున్నాయి. భారత్ 2005లో టైటిల్ గెలిచింది. 2024లో శ్రీలంక విజేతగా నిలవగా, 2025లో పాకిస్థాన్ ఛాంపియన్‌గా నిలిచింది. సెమీఫైనల్స్‌కు చేరతాయి. మిగతా జట్లకు ప్లేట్, బౌల్ పోటీలు ఉంటాయి.

4 ఫోర్లు, 6 సిక్స్‌లు.. 15 బంతుల్లోనే అభిషేక్ శర్మ హాఫ్ సెంచరీ!భారత్ జట్టు..హాంకాంగ్ సిక్సెస్ 2026లో భారత్‌కు క్రుణాల్ పాండ్యా (ఖతీబఅఖిశ్రీ ూఅంఒఅం) కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జట్టులో నితీష్ రాణా, శశాంక్ సింగ్, టీ. నటరాజన్, రాహుల్ త్రిపాఠి, రాహుల్ తెవాటియా, కుల్వంత్

బ్యాంక్ ఖాతాను వాడకుంటే..మీ డబ్బు ఏమవుతుంది?



ఏదైనా బ్యాంకులో సేవింగ్స్ అకౌంట్ తెరిచారా? ఉద్యోగ రీత్యా కంపెనీ మారడం, మరో బ్యాంకులో ఖాతా ప్రారంభించడం లేదా ఇతర కారణాలతో పాత ఖాతాను ఉపయోగించడం మానేశారా? అయితే ఈ విషయం తప్పక తెలుసుకోవాలి. రెండేళ్లకు పైగా లావాదేవీలు జరగని సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాను బ్యాంకులు ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తాయి. అయితే, అలా మారినంత మాత్రాన ఖాతాలోని డబ్బు పోయినట్లు కాదు. ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడానికి, పదేళ్లుగా క్లెయిమ్ చేయని డిపాజిట్లను తిరిగి పొందడానికి కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) నిబంధనలు ఉన్నాయి.ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం, సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాలో రెండేళ్లకు మించి కస్టమర్ లావాదేవీలు జరగకపోతే దాన్ని ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణిస్తారు. కస్టమర్ స్వయంగా చేసిన లావాదేవీలతో పాటు, ఆయన తరఫున మూడో వ్యక్తి చేసిన లావాదేవీలు కూడా ఇందులోకి వస్తాయి. అయితే, బ్యాంకు జమ చేసే వడ్డీ లేదా బ్యాంకు విధించే సర్వీస్ ఛార్జీలను సాధారణంగా కస్టమర్ జరిపిన లావాదేవీలుగా పరిగణించరు. కాబట్టి ఖాతాలో వడ్డీ జమ అవుతోందని మాత్రమే ఖాతా యాక్టివ్‌గా ఉంటుందని భావించకూడదు. ఖాతాను తిరిగి యాక్టివేట్ చేసుకోవడం ఎలా?మీ పాత బ్యాంకు ఖాతాను తిరిగి ఉపయోగించుకోవాలనుకుంటే సంబంధిత బ్యాంకును సంప్ర ంచాలి. అవసరమైన వవరాలను అప్‌డేట్ చేసి, ఖాతాను యాక్టివేట్ చేయాలని దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆర్‌బీఐ సూచనల ప్రకారం, ఇన్‌ఆపరేటివ్ ఖాతాల యాక్టివేషన్ కోసం ఖ్‌జ అప్‌డేట్ సదుపాయాన్ని బ్యాంకులు హోమ్ బ్రాంచ్‌తో పాటు ఇతర బ్రాంచ్‌లలోనూ అందుబాటులో ఉంచాలి. సదుపాయం ఉన్నచోట వీడియో కస్టమర్ ఐడెంటిఫికేషన్ ప్రాసెస్ (ఎ-జఖూ) ద్వారా కూడా ఖ్‌జ అప్‌డేట్ చేసుకునే అవకాశం ఉంటుంది.



పింపుల్స్ రాకుండా ఉండేందుకు ఉదయాన్నే ముఖానికి ఉమ్మి రాస్తా.

వెండితెరపై ఎప్పుడూ మెరిసిపోయే

హిందీలో అగ్ర హీరోలతో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం హిందీలో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది ఈ ముద్దుగుమ్మ. అయితే నటీనటులకూ మొటిమలు వస్తాయని, తమకు కూడా ఇలాంటి సమస్యలు సాధారణమేనని ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. అయితే, ఎంతో మంది సెలబ్రిటీలు ఖరీదైన క్రీములు, ప్రొడక్ట్స్ వాడతారని అందరూ భావిస్తారు. కానీ, తమన్నా తన మొటిమలను తగ్గించుకోవడానికి చెప్పిన ఒక విచిత్రమైన , ఆశ్చర్యకరమైన బ్యూటీ టిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మొటిమలు తగ్గించడానికి తాను ఏ ఉపాయం వాడతారని అడిగినప్పుడు, తమన్నా ఎవరూ ఊహించని విధంగా "ఉపశమనం కోసం ఉమ్మి వాడతాను" అని బదులిచ్చారు. మొదట్లో దీన్ని విన్న హోస్ట్, ఆడియన్స్ ఆశ్చర్యపోయినా, ఆమె మాత్రం తన అనుభవాన్ని ధైర్యంగా పంచుకున్నారు.ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే బ్రష్ చేయకముందు నోట్లో ఉండే లాలాజలాన్ని నేరుగా మొటిమలపై రాసుకుంటానని ఆమె తెలిపారు. రాత్రి అంతా నిద్రపోయాక నోటిలో ఉండే సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఆ మొటిమలను త్వరగా ఎండిపోయేలా చేసి మాయం చేస్తాయని ఆమె పేర్కొన్నారు. అయితే, సెలబ్రిటీలు చెప్పే ఇలాంటి విచిత్రమైన హ్యాక్స్ అందరికీ వర్తిస్తాయా అంటే డెర్మటాలజిస్టులు మాత్రం భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైద్యపరంగా చూస్తే లాలాజలంలో కొన్ని ఎంజైమ్‌లు ఉన్నప్పటికీ, ఇది అందరి చర్మానికి సురక్షితం కాదని, కొన్నిసార్లు చర్మంపై బ్యాక్టీరియా పెరిగి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏదేమైనప్పటికీ, తమన్నా చెప్పిన ఈ విచిత్రమైన బ్యూటీ హ్యాక్ మాత్రం ప్రస్తుతం నెట్టింట నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో నిలిచింది.ముంబైకి చెందిన చర్మవ్యాధి నిపుణురాలు డాక్టర్ మీనల్ ఖరే మాట్లాడుతూ, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా వాపును తగ్గించడానికి, అధిక నూనెను సమతుల్యం చేయడానికి గాయం మానడాన్ని వేగవంతం చేయడానికి



గేమ్ ఛేంజర్'కు నేను రాసిన అసలు స్టోరీ ఇదే..

'పెద్ది' సినిమాకు ముందు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన సినిమా 'గేమ్ ఛేంజర్'. గతేడాది సంక్రాంతి కానుకగా భారీ అంచనాలతో రిలీజైన ఈ మెగా మూవీ అంచనాలను అందుకోలేకపోయింది. ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను తెరకెక్కించి క్రియేటివ్ డైరెక్టర్ గా గుర్తింపు పొందిన శంకర్ ఈ గేమ్ ఛేంజర్ సినిమాను తెరకెక్కించడం విశేషం. కాగా ఈ సినిమాకు ప్రముఖ తమిళ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కథ అందించడం గమనార్హం. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూకు హాజరైన ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ గేమ్ ఛేంజర్ స్టోరీ గురించి సంచలన విషయాలు బయట పెట్టారు. 'నేను 'గేమ్ ఛేంజర్' సినిమా కోసం కథ రాశాను. శంకర్‌కు ఆ కథ నచ్చి, ఆ సినిమాకు స్క్రీన్‌ప్లే కూడా రాయమని నన్ను అడిగారు. కానీ ఆ సమయంలో నేను 'మహాన్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో స్క్రీన్‌ప్లే రాయలేకపోయాను. జస్ట్ స్టోరీ మాత్రమే అందించాను. నేను ఇచ్చిన కథ ఒక ఐఏఎస్ ఆఫీసర్ చుట్టూ తిరుగుతుంది. ఒక అధికారిగా వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి అతను ఎలా ప్రయత్నించాడనేదే ఇందులో ప్రధానాంశం. వాస్తవికతకు దగ్గరగా ఉండేలా ఈ కథను రాశాను'."హిందీలో వచ్చిన రాజ్ కుమార్ ర్ఞ 'న్యూటన్' సినిమా మీకు గుర్తుండే ఉంటుంది. అందులో ఒక ఎన్నికల అధికారి ఓ మారుమూల గ్రామానికి వెళ్తాడు. నా కథ కూడా అలాంటి రియాలిటీ స్పేస్ లోనే ఉంటుంది. అయితే యాక్షన్ పార్ట్ కొంచెం ఎక్కువగా ఉంటుంది. ఈ కథలో గ్యాంగ్‌స్టర్ ఎలిమెంట్ కూడా ఉంది. అయితే, రామ్ చరణ్ లాంటి పెద్ద స్టార్ హీరో, శంకర్ లాంటి లెజెండరీ దర్శకుడు, భారీ బడ్జెట్‌తో సినిమా చేస్తున్నప్పుడు కథ స్వరూపం పూర్తిగా మారిపోయిందని నేను భావిస్తున్నాను. 'గేమ్ ఛేంజర్' సినిమా చూసినప్పుడు కథ మొత్తం మరో రూపంలోకి మారినట్లు నాకు అనిపించింది. అయినప్పటికీ, శంకర్ లాంటి దిగ్గజ

మెగా డాటర్ నిహారిక కొత్త సినిమా.



టైటిల్ చాలా కొత్తగా ఉందిగా.. హీరో ఎవరంటే?నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, మాక్సిమం సిటీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న నూతన చిత్రం 'పాకెట్ రాకెట్స్'. ఈ సినిమాకు రుద్ర అత్రి దర్శకత్వం వహించనున్నారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్ళు ఫేమ్) , నిర్మల్ (డెబ్యూ) హీరోలుగా... శ్రియా కొంతం (శుభం ఫేమ్) హీరోయిన్‌గా నటిస్తున్నారు. జేడీ చక్రవర్తి ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. గ్యాబ్లింగ్ చుట్టూ తిరిగే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌ని, కాన్సెప్ట్ పోస్టర్‌ని బుధవారం నాడు రివీల్ చేశారు. విదేశాల్లో చదువుకోవాలని అనుకునే ఓ కుర్రాడు, ఆ కలను సాకారం చేసుకునేందుకు గ్యాబ్లింగ్‌లోకి దిగడం, ఆ తర్వాత ఆ కుర్రాడి జీవితంలో ఎదురైన పరిస్థితుల్ని 'పాకెట్ రాకెట్స్'లో ఎంతో ఆసక్తికరంగా చూపించబోతోన్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలయ్యాయి. త్వరలో టీజర్, రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.ఈ చిత్రానికి ఎదురోలు రాజు కెమెరామెన్‌గా, అన్వల్ అలీ ఎడిటర్‌గా వర్క్ చేయనున్నారు. ఈ మూవీకి గ్యానీ సంగీతాన్ని అందించనున్నారు. త్వరలోనే ఈ సినిమాకి సంబంధించిన ఇతర వివరాల్ని ప్రకటించనున్నారు. ఈ సినిమాలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్లు ఫేమ్), శ్రియా కొంతం (శుభం ఫేమ్), నిర్మల్ (డెబ్యూ హీరో), జేడీ చక్రవర్తి, శ్రీనివాస్ అవసరాల, శ్రీనివాస్ వడ్లమాని, కిరిటీ దామరాజు తదితరులు నటిస్తున్నారు.



ఎట్టకేలకు కోలీవుడ్ కల నెరవేర్చనున్న రజనీకాంత్..

ఆల్‌టైమ్ రికార్డ్ వసూళ్ల దిశగా 'జైలర్ 2' భారీ బడ్జెట్ సినిమాలు వెయ్యి కోట్ల మార్కును చేరుకోవడం ఇప్పుడు సర్వసాధారణమైపోయింది. పెద్ద స్టార్ నటుల కొన్ని యావరేజ్ సినిమాలు కూడా కేవలం నెల రోజుల్లోనే వెయ్యి కోట్లు వసూలు చేశాయి. అనేక బాలీవుడ్, తెలుగు సినిమాలు ఇప్పటికే వెయ్యి కోట్ల క్లబ్ లో చేరాయి. కేజీఎఫ్, కంతర వంటి కన్నడ చిత్రాలు కూడా వెయ్యి కోట్ల మార్కును దాటాయి. కానీ రజనీకాంత్ , కమల్ హాసన్, విజయ్, అజిత్, సూర్య వంటి స్టార్ నటులు ఉన్న తమిళ చిత్ర పరిశ్రమ మాత్రమే ఈ ఘనతను సాధించలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద రూ. 1000 కోట్లు దాటిన ఒక్క తమిళ సినిమా కూడా లేదు. భారతదేశంలోని అతిపెద్ద చిత్ర పరిశ్రమలలో ఒకటి అయినప్పటికీ, ఆ ఇండస్ట్రీ నుంచి ఒక్క సినిమా కూడా 1000 కోట్లు సంపాదించలేకపోయింది. వెయ్యి కోట్లు సంపాదించే సినిమాను ఇవ్వాలన్నది తమిళ చిత్ర నటులు, దర్శకుల కల. ఇప్పుడు ఆ కలను నెరవేర్చే బాధ్యత సూపర్‌స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2'పై ఉంది. 'జైలర్ 2' విడుదలై వారం రోజులు కాగా, ఇప్పటివరకు సుమారు రూ. 600 కోట్లకు పైగానే వసూలు చేసింది. తద్వారా ఒక వారంలో ఇంత భారీ మొత్తాన్ని వసూలు చేసిన మొదటి తమిళ చిత్రంగా రికార్డుల కెక్కింది. ఈ చిత్రం ఓటీటీకి రాకముందే, అంటే రాబోయే రెండు మూడు వారాల్లో మిగిలిన నాలుగు వందల కోట్లను సంపాదించే బలమైన అవకాశం ఉందని బాక్సాఫీస్ పండితులు విశ్లేషించారు. దీంతో, 'జైలర్ 2' 1000 కోట్లు వసూలు చేసిన తొలి తమిళ చిత్రంగా నిలిచే అవకాశం ఉంది.2023లో రిలీజైన జైలర్ సినిమాకు సీక్వెల్ గా జైలర్ 2 తెరకెక్కింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సుమారు ?600--650 కోట్లు వసూలు చేసింది. దీని కారణంగా, రెండవ భాగంపై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. అందుకు తగ్గట్టుగానే ఈ క్రేజీ సీక్వెల్ బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టేస్తోంది. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం బడ్జెట్ సుమారు రూ. 300 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఎప్పటిలాగే రిటైర్డ్ జైలర్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో రజనీకాంత్ యాక్షన్, స్టైల్, స్వాగ్ అభిమానులకు తెగ నచ్చేశాయి.



సుమ అంత ఎనర్జీగా ఉండటానికి అసలు రహస్యం ఇదే..

తెలుగు బుల్లితెరపై ఏళ్లుగా చెక్కుచెదరని ప్రజాదరణతో దూసుకుపోతున్న ప్రముఖ యాంకర్ సుమ కనకాల. రోజులో వరుస ఈవెంట్స్ చేస్తూ ఎంతో బిజీగా ఉండే సుమ ఎనర్జీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గంటల తరబడి స్టేజ్ పైన నిలబడి అందరినీ నవ్విస్తూ, వినోదాన్ని అందించడం ఆమెకే చెల్లింది. అంతటి సుదీర్ఘమైన షూటింగ్ షెడ్యూల్స్ మధ్యలో కూడా సుమ ఏమాత్రం అలసిపోకుండా ఎప్పుడూ ఒకే రకమైన ఉత్సాహంతో ఎలా ఉండగలుగుతారనేది అభిమానుల్లో ఎప్పుడూ ఆసక్తికరమైన ప్రశ్నే. తాజాగా తన లైఫ్‌స్టైల్, డైట్ , ఎనర్జీ సీక్రెట్స్‌పై సుమ స్పందిస్తూ ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. తన ఎనర్జీ వెనుక ఎలఫైబర్ సమృద్ధిగా ఉండే ఆహారాన్నే ఎక్కువగా ఇష్టపడతానని పేర్కొన్నారు.సాధారణంగా, మహిళలు కుటుంబ సభ్యులందరికీ భోజనం పెట్టి, చివరకు తమ గురించి ఆలోచిస్తారని ఆమె పేర్కొన్నారు. ంటి పెద్ద రహస్యాలు లేవని, కేవలం సమయపాలన, ఇంట్లో వండుకునే ఆరోగ్యకరమైన ఆహారమే తన బలం అని సుమ తెలిపారు. రోజూ సరైన సమయానికి భోజనం చేయడం అత్యంత ముఖ్యమని ఆమె చెప్పారు. షూటింగ్‌లో ఎంత బిజీగా ఉన్నా మధ్యాహ్నం 1:00 గంట కాగానే కచ్చితంగా లంచ్ బాక్స్ తెరిచి తినేస్తానని వెల్లడించారు. తాను ఎల్లప్పుడూ ఇంట్లో తయారు చేసిన ఫైబర్ సమృద్ధిగా ఉండే ఆహారాన్నే ఎక్కువగా ఇష్టపడతానని పేర్కొన్నారు.సాధారణంగా, మహిళలు కుటుంబ సభ్యులందరికీ భోజనం పెట్టి, చివరకు తమ గురించి ఆలోచిస్తారని ఆమె పేర్కొన్నారు. అయితే, సుమ ఈ విధానాన్ని మార్చుకుని, ముందుగా తన ఆరోగ్యాన్ని, ఆహారాన్ని సమయానికి తీసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తాను ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటుందని ఆమె నమ్మకం.సమయానికి భోజనం చేయడం ప్రాముఖ్యతను సుమ గట్టిగా చెప్పారు. ప్రస్తుత తరం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ఉద్యోగ సమయాలు మారడం వల్ల చాలా మంది రాత్రుళ్లు ఆలస్యంగా, అంటే 10, 11 లేదా 12 గంటలకు భోజనం చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల అసిడిటీ, ఇతర ఆరోగ్య సమస్యలు, కాలేయ సంబంధిత ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. ఇది ప్రకృతి చక్రానికి విరుద్ధమని, దీర్ఘకాలంలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని ఆమె వివరించారు. సరైన సమయంలో, సరైన ఆహారం ఈ విధానాన్ని మార్చుకుని, ముందుగా తన ఆరోగ్యాన్ని, ఆహారాన్ని సమయానికి తీసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తాను ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటుందని ఆమె నమ్మకం.సమయానికి భోజనం చేయడం ప్రాముఖ్యతను సుమ గట్టిగా చెప్పారు. ప్రస్తుత తరం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, ఉద్యోగ తీసుకోవడం ద్వారా అనేక అనారోగ్యాలను నివారించవచ్చని ఆమె సూచించారు.

హైకూ మనల్ని ఎగ్జైట్ చేసే సిన్సియర్ లవ్ స్టోరీ.



ఏగన్, కోర్ట్ ఫేమ్ శ్రీదేవి, ఫెమినా జార్జ్ హీరో హీరోయిన్లుగా విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై రూపొందుతోన్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హైకూ'.యువరాజ్ చిన్నసామి రచన, దర్శకత్వంలో డా. డి. అరుళానందు, మాథ్యూ అరుళానందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అక్టోబర్ 23న మూవీ రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రిలీజ్ ప్రెస్‌మీట్‌కు ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్, డైరెక్టర్ రామ్ జగదీశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీదేవి మాట్లాడుతూ.. "ఈ సినిమా నా హార్ట్ కి చాలా బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా కథ వినగానే బాగా నచ్చి వెంటనే ఓకే చేశా. లవ్ లో ఉన్నా, రిలేషన్ షిప్ లో ఉన్నా, మ్యారీడ్ కపుల్ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. లవ్ ఉన్న కాంప్లికేషన్స్ మొత్తం ఈ సినిమాలో చూస్తారు. ఏగన్ డౌన్ తో ఎర్త్. ఆయనతో కలిసి పని చేయడం హ్యాప్పీగా అనిపించింది. నన్ను చాలా కూల్ గా హ్యాండిల్ చేసిన డైరెక్టర్ గారికి చాలా థ్యాంక్స్. మా టీం మొత్తం కూడా ఎంతో సహకరిస్తూ పని చేశారు. ఇది నా ఫస్ట్ డెబ్యూ. మీరంతా అక్టోబర్ 23 న థియేటర్ లో ఎంజాయ్ చేయండి"" అన్నారు.హీరో ఏగన్ మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీకి కొత్త. హైకూ సినిమా క్లోజ్ తో మై హార్ట్. బాగా కష్టపడి సినిమా చేశాము. ఈ సినిమాపై నేను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మ్యూజిక్ డైరెక్టర్ సిద్దు కుమార్

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.